RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 130 | గురువారం 17 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఆరోపణలు.. తోసిపుచ్చిన కేంద్రం

యూపీఐ ఎండీఆర్ నిర్ణయంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. కేంద్రం నిర్ణయం వెనుక అమెరికా ఒత్తిడి ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. ఆ వాఖ్యల్ని కేంద్రం తోసిపుచ్చింది. యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్తగా మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) విధించాలనే నిర్ణయం ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపుల విధానాలపై భారత్ స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటుందని ఆర్థిక శాఖ వివరించింది. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కొత్త విధానం లక్ష్యమని పేర్కొంది. 2

తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ

2లో

కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ ఆదేశాలు

విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవు

30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలి

కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు

సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ

ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్

మాజీ సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్షు పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు.

అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోషరావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



2

అమెరికా ఒత్తిడికి కేంద్రం లొంగిపోయింది: ఖర్గే

అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100 శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే, భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చున్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు.

ఆ ఇద్దరూ కలిసి మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తారు: మంత్రి శ్రీధర్ బాబు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మధ్య మంచి సమన్వయం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఈ ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉండాలని తాము అనుకున్నామ న్నారు. 2

2

ఓటుకు నోటు కేసుపై సుప్రీం కోర్టులో విచారణ

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఇంధన పొదుపుతో దేశానికి మరింత భద్రత: భట్టి విక్రమార్క

2

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.? విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. ఈరోజు (బుధవారం) ఉదయం హెచ్ఐసీస నోవాటెల్ హోటల్‌లో జరిగిన కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

భారత నౌకను ఢీకొట్టిన పాక్ యుద్ధనౌక.. ఢిల్లీలో పాక్ దౌత్యవేత్తకు సమన్లు..

అంతర్జాతీయ జలాల్లో భారత నౌకాదళానికి చెందిన ఓ నౌకను పాకిస్థాన్ నౌకాదళానికి చెందిన నౌక ఢీకొన్న ఘటనపై విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేసేందుకు ఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్య అధికారి సాద్ అహ్మద్ వర్రాయిచ్‌ను భారత విదేశాంగ శాఖ బుధవారం పిలిపించింది. పాకిస్థాన్ నౌకాదళం వ్యవహరించిన తీరు అంగీకరించలేనిదని, వృత్తిపరంగా సరికానిదని భారత్ పేర్కొంది.

2

నా బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి.. కోర్టులో ఐబొమ్మ రవి పిటిషన్

2

మోదీని కలిసిన స్కూల్‌మేట్‌కు తిరిగొచ్చిన భూమి.. స్థలాన్ని వదులుకున్న బీజేపీ ఎమ్మెల్యే..

తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ

కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ ఆదేశాలు

విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవు

30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలి

కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు

సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ

ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్, కల్వకుంట్ల కుటుంబంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఉద్యమం, ధరణిని అడ్డుపెట్టుకుని దోపిడీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి పేరు మీద ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయనే వివరాలను అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. కల్వకుంట్ల ఫ్యామిలీకి 440 ఎకరాల భూమి, కేసీఆర్ దంపతుల పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే కేటీఆర్ పేరుపై 49.5 ఎకరాలు, శైలిమ పేరుపై 17.5 ఎకరాలు, అలేఖ్య పేరుపై 9.38 ఎకరాలు, హిమాన్షు పేరుమీద 46.3 ఎకరాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హరీశ్ రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాలు, సంతోషరావు కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్‌రావు పేరుపై 52 ఎకరాలు, కొండల్‌రావు పేరుపై 48 ఎకరాల భూమి ఉందని సీఎం తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లిలో ఉన్న కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని.. విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫాంహౌస్‌కు ఎస్సీలను యజమానులుగా చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ఫాంహౌస్ ఆధీనంలో 700 ఎకరాలు ఉందని.. ఫాంహౌస్ భూమిని తేల్చాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. 30 రోజుల్లోనే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామన్నారు. ఏ భూమినైతే శుద్ధి చేశారో అదే భూమికి ఎస్సీలను యజమానులను చేస్తామని ప్రకటించారు. కేసీఆర్‌కు తక్షణం నోటీసులు ఇచ్చి భూమి స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సత్యం స్కాంలో ఉన్న భూముల్లోనే కేటీఆర్ ఫాంహౌస్ ఉందన్నారు. సత్యం స్కాంలో ఉన్న భూములు.. కేటీఆర్ బంధువుల పేరుతో బదిలీ అయ్యాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో హరీశ్ రావు ఫాంహౌస్‌కు రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌కు తీసుకున్న భూమిలోనే హరీశ్ రావు ఫాంహౌస్ ఉందన్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో 120 ఎకరాలను హరీశ్ రావు కుటుంబ సభ్యులు కొల్లగొట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు భయపడుతున్నారని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఆరోపణలు.. తోసిపుచ్చిన కేంద్రం

ఇంటర్నెట్ డెస్క్:

యూపీఐ ఎండీఆర్ నిర్ణయంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. కేంద్రం నిర్ణయం వెనుక అమెరికా ఒత్తిడి ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా.. ఆ వాఖ్యల్ని కేంద్రం తోసిపుచ్చింది. యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్తగా మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండీఆర్) విధించాలనే నిర్ణయం ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపుల విధానాలపై భారత్ స్వతంత్రంగానే నిర్ణయాలు తీసుకుంటుందని ఆర్థిక శాఖ వివరించింది. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కొత్త విధానం లక్ష్యమని పేర్కొంది. అక్టోబరు 15 నుంచి నిర్దిష్ట వ్యాపారి-చెల్లింపుల(పీ2వీ) యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ అమల్లోకి రానుంది. రూ.2,000కు మించిన అర్హత కలిగిన లావాదేవీలకు 0.4 శాతం ఎండీఆర్ విధిస్తారు. ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.300 మాత్రమే ఉంటుంది. అయితే.. ఈ రుసుమును నేరుగా వినియోగదారుల నుంచి వసూలు చేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్సన్ టూ పర్సన్‌కు(పీ2పీ) జరిగే యూపీఐ బదిలీలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయంది. రూ.2,000 వరకు జరిగే వ్యాపారి చెల్లింపులు, చిరు వ్యాపారులకు వర్తించే కొన్ని లావాదేవీలకూ ఎండీఆర్ ఉండదు. సుమారు 96 శాతం పీ2వీ లావాదేవీలు ఈ కొత్త ఎండీఆర్ పరిధిలోకి రావని కేంద్రం తెలిపింది. అయితే.. ఈ ఎండీఆర్ విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది కాంగ్రెస్. అమెరికా డిమాండ్‌కు కేంద్రం తలొగ్గిందని, యూపీఐపై ఇప్పటివరకు ఉన్న జీరో ఎండీఆర్‌ను మార్చడం వెనుక యూఎస్ కార్డ్ నెట్‌వర్క్‌లకు ప్రయోజనం కల్పించే ఉద్దేశముందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఆరోపించారు. యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్యాలయం గతంలో యూపీఐ ఉచితంగా ఉండటంపై అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్న కాంగ్రెస్.. అందువల్లే ఈ నిర్ణయం వెలువడిందని ఆరోపించింది. అమెరికాతో వాణిజ్య సంబంధాలు, రష్యా నుంచి ఇంధన దిగుమతులపై.. యూఎస్ ప్రతిపాదిస్తున్న సుంకాలు, హెచ్-1బీ వీసా అంశాలనూ కాంగ్రెస్ నేతలు ప్రస్తావించారు. అయితే.. వీటికి, యూపీఐ ఎండీఆర్ నిర్ణయానికి సంబంధముందనే ఆధారాలను ప్రభుత్వం అంగీకరించలేదు.

అమెరికా ఒత్తిడికి కేంద్రం లొంగిపోయింది: ఖర్గే

ఇంటర్‌నెట్ డెస్క్:

అమెరికా ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో విమర్శించారు. భారతీయ వస్తువులపై 100 శాతం టారిఫ్ విధించాలనుకుంటున్న అమెరికా ఒత్తిడిని అడ్డుకోవడంలో దేశ విదేశాంగ, వాణిజ్య విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా 100 శాతం సుంకాల విధానం అమల్లోకి వస్తే, భారత్‌కు తీవ్రంగా నష్టం తప్పదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఔషధాలు, వస్త్రాలు, ఇంజినీరింగ్ గూడ్స్, రసాయనాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, నగలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఆ సుంకాల ప్రభావం తీవ్రంగా పడవచ్చన్నారు. మొదట 25%, తర్వాత 50%, ఇప్పుడు 100% సుంకాల హెచ్చరిక వచ్చిందన్నారు.

మన రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టారు

దేశ వ్యవసాయ రంగంలో అమెరికాను ఆహ్వానించే ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌కు మోదీ ప్రభుత్వం ఒప్పుకుందని, దీంతో మన దేశ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశ వ్యవసాయ రంగంలో అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఆధిపత్యం చెలాయించే పరిస్థితి తెచ్చారన్నారు. ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.48 లక్షల కోట్లు) విలువైన అమెరికా వస్తువులు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. ఇక యూపీఐ చెల్లింపులపై చార్జీలు వసూలు చేయాలన్న నిర్ణయం కూడా ప్రభుత్వ లొంగుబాటుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సుంకాలు, వాణిజ్యం, హెచ్1బీ వీసాలు, డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోందని ఖర్గే వ్యాఖ్యానించారు. 'టారిఫ్‌లు, వాణిజ్యం, హెచ్1బీ ఇమిగ్రేష్, వీసాలు, డిజిటల్ పేమెంట్లు ఇలా అన్ని విషయాల్లో భారత్‌పై అమెరికా ఒత్తిడి బాగా పెరిగింది. దేశాన్ని అబ్ కీ బార్ ట్రంప్ సర్కారు నియంత్రిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల 140 కోట్ల మంది భారతీయులు బాధపడాల్సి వస్తోంది. హౌడీ మోదీజీ..! మీరు ఇలా లొంగిపోతూనే ఉండండి' అని ఖర్గే విమర్శించారు.

భారత నౌకను ఢీకొట్టిన పాక్ యుద్ధనౌక.. ఢిల్లీలో పాక్ దౌత్యవేత్తకు సమన్లు..

ఇంటర్నెట్ డెస్క్:

అంతర్జాతీయ జలాల్లో భారత నౌకాదళానికి చెందిన ఓ నౌకను పాకిస్థాన్ నౌకాదళానికి చెందిన నౌక ఢీకొన్న ఘటనపై విదేశాంగ శాఖ స్పందించింది. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేసేందుకు ఢిల్లీలోని పాకిస్థాన్ దౌత్య అధికారి సాద్ అహ్మద్ వర్రాయిచ్‌ను భారత విదేశాంగ శాఖ బుధవారం పిలిపించింది. పాకిస్థాన్ నౌకాదళం వ్యవహరించిన తీరు అంగీకరించలేనిదని, వృత్తిపరంగా సరికానిదని భారత్ పేర్కొంది. ఈ ఘటన సెప్టెంబర్ 15 సాయంత్రం ఉత్తర అరేబియా సముద్రంలో చోటుచేసుకుంది. ఒమన్‌కు సుమారు 220 కిలోమీటర్ల తూర్పున సాధారణ నిఘా విధుల్లో ఉన్న భారత నౌకాదళ యుద్ధనౌకకు పాకిస్థాన్ నౌకాదళ నౌక అత్యంత సమీపంగా వచ్చింది. భారత వర్గాల ప్రకారం, పాకిస్థాన్ నౌక అధిక వేగంతో, సురక్షితం కాని రీతిలో దిశ మార్చుకుంటూ రావడంతో ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి భారీ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢీకొన్న తర్వాత రెండు నౌకలు అక్కడి నుంచి విడిపోయినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని తగిన జాగ్రత్తలు పాటించాలని పాకిస్థాన్ అధికారులకు తెలియజేయాలని భారత విదేశాంగ శాఖ పాక్ దౌత్యవేత్తకు సూచించింది. ఇస్లామాబాద్‌లోని భారత దౌత్యవేత్త కూడా పాకిస్థాన్ విదేశాంగ శాఖకు ఇదే అంశంపై నిరసన తెలియజేయనున్నట్లు భారత్ తెలిపింది. కాగా, భారత్-పాకిస్థాన్ నౌకాదళాల మధ్య ఇలాంటి ఘటన గతంలో కూడా చోటుచేసుకుంది. 2011లో పాకిస్థాన్ నౌకా దళానికి చెందిన పీఎన్ఎస్ బాబర్, భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ గోదావరిని ఢీకొట్టిం ది. ఆ సమయంలో గోదావరి హెలికాప్టర్ డెక్‌కు స్వల్ప నష్టం జరిగినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది.

ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ:

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ కేసులో తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్యబాగ్చి, జస్టిస్ వి. మోహనా కూడా ఉన్నారు. తమపై నమోదైన ఏసీబీ కేసు చెల్లదని రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తమ పిటిషన్లలో పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఎన్నికలకు సంబంధించినదని, దీనిపై విచారణ జరిపే అధికారం ఏసీబీకి లేదని వారి తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ కేసును అవినీతి, లంచం వ్యవహారంగా కాకుండా ఎన్నికల కేసుగా పరిగణించాలని కోరారు. 2021లో కేసు నమోదైన సమయంలో అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ.. అప్పటి నిబంధనల ప్రకారం ఏసీబీకి ఎన్నికల వ్యవహారంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పిటిషనర్ల తరఫు వాదనలు వినిపించారు. అలాగే, అప్పటి చట్టం ప్రకారం లంచం ఇవ్వడం నేరం కాదని కూడా వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో ఈ కేసుపై పలుమార్లు విచారించిన ధర్మాసనంలోని న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంతో ప్రస్తుత ధర్మాసనం విచారణ చేపట్టింది. బుధవారం విచారణ ముగియగా.. తదుపరి విచారణ తేదీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ఖరారు చేయనుంది.

ఆ ఇద్దరూ కలిసి మరోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తారు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మధ్య మంచి సమన్వయం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఈ ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉండాలని తాము అనుకున్నామని.. అయితే సభలో ఉండొద్దనే ఎత్తుగడతోనే బీఆర్ఎస్ సస్పెన్షన్‌కు గురైందని విమర్శించారు. అసెంబ్లీ అంటే బీఆర్ఎస్ పార్టీకి నచ్చదంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎక్కువ రోజులు సభను నడపలేదన్నారు. ఇప్పుడు తాము సభ నడిపితే ఉండడం లేదంటూ బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఇంధన పొదుపుతో దేశానికి మరింత భద్రత: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.? విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. ఈరోజు(బుధవారం) ఉదయం హెచ్ఐసీసీ (ఎ×జజ) నోవాటెల్ హోటల్‌లో జరిగిన జ×× - ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలిపారు. మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు.

పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత ఏర్పడుతుందని చెప్పారు. భారత్‌లో మంచి పైలట్ ప్రాజెక్టులకు కొరత లేదని భట్టి స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం, విద్యుదీకరణ, డిజిటలైజేషన్‌తో ఇంధన సామర్థ్యాన్ని పెంచాలని అన్నారు. ూ×తో విద్యుత్ వృథాను గుర్తించి వినియోగాన్ని మరింత సమర్థవంతం చేయాలన్నారు. భవిష్యత్తులో కర్మాగారాలు కేవలం విద్యుత్ వినియోగదారులుగా కాకుండా విద్యుత్ వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని సూచించారు. ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థలు కలిసి పనిచేయాలని చెప్పారు. స్థిరమైన అభివృద్ధికి ఇంధన సామర్థ్యమే అత్యంత ఆచరణాత్మక మార్గమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

నా బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేయండి.. కోర్టులో ఐబొమ్మ రవి పిటిషన్

హైదరాబాద్,

ఐబొమ్మ మాజీ నిర్వాహకుడు ఇమ్మంది రవి నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఫ్రీజ్ చేసిన తన డబ్బులను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఐబొమ్మ పైరసీ కేసులో అరెస్ట్ అయిన రవి.. ఆ తరువాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా రవికి సంబంధించిన బ్యాంకు అకౌంట్‌లు, ప్రాపర్టీ డిపాజిట్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ క్రమంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు రవి కోర్టుకు తెలియజేశారు. కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నానని.. తన అకౌంట్‌ల ద్వారా ఫ్రీజ్ చేసిన రూ.3 కోట్లను అన్‌ఫ్రీజ్ చేయాలని పిటిషన్‌లో రవి కోరారు. దీనిపై ఈరోజు నాంపల్లి 9వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు విచారణ చేపట్టనుంది. కాగా.. ఉన్నత చదువుల కోసం విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రవి.. ఆపై ఐబొమ్మ వెబ్‌సైట్‌లో పైరసీ సినిమాలు ప్రసారం చేస్తూ కోట్లు సంపాదించరనే ఆరోపణలు ఉన్నాయి. చాలా కాలంగా విదేశాల్లో ఉంటూ లగ్జరీ జీవితాన్ని గడిపారు. అంతేకాకుండా దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరారు. ఈ విషయాన్ని సీరయస్‌గా తీసుకున్న పోలీసులు.. వ్యక్తిగత కారణలతో విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఐబొమ్మ రవి వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరిపారు. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉన్న రవి.. బెయిల్‌పై విడుదలయ్యారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి

హైదరాబాద్,అన్వేషనేత్రం:

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులుగా శ్రీ మహేశ్ కుమార్ గౌడ్ విజయవంతంగా రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, హైదరాబాద్‌లోని వారి నివాసంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కి పుష్పగుచ్ఛం అందజేసి,టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల కాలంలో పార్టీ సంస్థాగత బలోపేతం,కార్యకర్తలకు అండగా నిలవడం,రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషిని అభినందించారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపుతూ పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని, టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ సమన్వయంతో పార్టీ, ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్తతో కలిసి ప్రజాసేవలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు.



రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై వారు మహేశ్ కుమార్ గౌడ్ తో స్నేహపూర్వకంగా చర్చించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాభినందనలు తెలియజేశారు.

కెసిఆర్ ఫామ్ హౌస్ పై విచారణకు ఆదేశాలు జారి సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16 :

కెసిఆర్ ఫామ్ హౌస్ పై సీఎం రేవంత్ విచారణకు ఆదేశించారు.విచారణ జరపకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ ఉద్యమకారుడు అని చెప్పుకునే కెసిఆర్ రూ. వేల కోట్లు, వందల కోట్ల ఎకరాలు ఎలా సంపాదించారు.మొత్తం 9 జిల్లాల్లో 439.30 ఎకరాలు కెసిఆర్ కుటుంబ సభ్యుల పేరుపై ఉంది.కెసిఆర్ కు నోటీసులిచ్చి ఆ భూములను దళితులకు ఇస్తాం అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు.

40 వేల కోట్ల బకాయిలు... ?20 వేల కోట్లు చెల్లించాం అంటున్నారు! మరి ఇప్పుడు ఎంత మిగిలింది?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ఖజానాపై ఉన్న ఆర్థిక భారంపై అప్పటి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో వివరాలు వెల్లడించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని విడిచిపెట్టే సమయానికి కాంట్రాక్టర్లు, వివిధ సంస్థలకు సంబంధించిన సుమారు ?40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది.



అక్కడితో కథ ముగియలేదు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లుల చెల్లింపుపై దృష్టి పెట్టింది. భట్టి విక్రమార్క స్వయంగా ఇప్పటికే సుమారు ?20 వేల కోట్ల బిల్లులు చెల్లించినట్లు వెల్లడించారు.అంటే ప్రజల ముందున్న ప్రశ్న ఇప్పుడు మరింత స్పష్టంగా ఉంది.2023లో సుమారు ?40 వేల కోట్లు బకాయి.
కాంగ్రెస్ ప్రభుత్వం ?20 వేల కోట్లు చెల్లించిందని చెబుతోంది.
మరి నాటికి అసలు బకాయి ఎంత?
2025లో ప్రభుత్వం బకాయిల చెల్లింపులపై లెక్కలు వెల్లడించింది. 2026లో కూడా సుమారు ?40 వేల కోట్ల బకాయిల ప్రస్తావన వస్తోంది.
అయితే ఈ రెండు సంఖ్యలను నేరుగా పోల్చి "?20 వేల కోట్లు చెల్లించినా బకాయి ఎందుకు ?40 వేల కోట్లు?" అని మాత్రమే ప్రశ్నించడం సరిపోదు.
ఎందుకంటే ఈ మధ్య కాలంలో కొత్తగా వచ్చిన బిల్లులు కూడా ఉండొచ్చు. కొత్త పనులకు సంబంధించిన బకాయిలు కూడా చేరి ఉండొచ్చు.
అందుకే అసలు కావాల్సింది పూర్తి లెక్క.
2023లో వారసత్వంగా వచ్చిన బకాయిలు ఎంత?
అందులో ఇప్పటివరకు ఎంత చెల్లించారు?
2024లో కొత్తగా వచ్చిన బిల్లులు ఎంత?
2025లో కొత్తగా వచ్చిన బిల్లులు ఎంత?
2026లో ఇప్పటివరకు ఎంత?
ప్రస్తుతం మొత్తం పెండింగ్ ఎంత?
ఇవి శాఖల వారీగా ప్రభుత్వం విడుదల చేస్తే ప్రజలకు పూర్తి చిత్రం తెలుస్తుంది.
రోడ్లు, నీటిపారుదల, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల్లో పెండింగ్ బిల్లులు ఎంత? చెల్లించినవి ఎంత? మిగిలినవి ఎంత? అనే వివరాలు బహిరంగం కావాలి.ఇక్కడ రాజకీయంగా ఒక విషయం మాత్రం స్పష్టం.గత ప్రభుత్వ హయాంలో బకాయిలు పేరుకుపోయాయా? --- లెక్కలు చూపించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఎంత చెల్లించింది? --- ప్రభుత్వం లెక్క చెప్పాలి.ఇప్పుడు ఎంత మిగిలింది? --- ప్రజలకు తాజా లెక్క ఇవ్వాలి.
ప్రజలు ఎవరి మాటను గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదు.
లెక్కలు బయటపెట్టండి.
2023 నుంచి 2026 వరకు బకాయిల పూర్తి చిట్టా ఇవ్వండి.
ఎవరు ఎంత పెంచారు? ఎవరు ఎంత చెల్లించారు? ఎంత మిగిలింది?
అప్పుడు రాజకీయ ప్రచారానికి, వాస్తవ ఆర్థిక పరిస్థితికి మధ్య ఉన్న తేడా ప్రజలకు స్పష్టంగా తెలుస్తుంది.
?40 వేల కోట్ల బకాయిలు వచ్చాయి అని చెప్పడం మాత్రమే కాదు...
?20 వేల కోట్లు చెల్లించాం అని చెప్పడం మాత్రమే కాదు...
2026లో మిగిలిన బకాయి ఎంత అన్నదే అసలు లెక్క!
గుడిపాటి సైదులు బాబు

జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

నల్లగొండ ,అన్వేషనేత్రం:

దేశ ప్రగతి కోసం, రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా...నవభారత నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మన ప్రధాన సేవకుడికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, దేశ సేవలో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ...సెప్టెంబర్ 17న సాయంత్రం 6:00 నుండి 7:00 గంటల సమయంలో మన ఇళ్లలో "ఆశీస్సుల దీపం" వెలిగిద్దాం. మన అభిమానాన్ని చాటుకుందాం. బాకీ నరసింహ బిజెపి ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు తెలిపారు.



బ్రహ్మోస్‌తో దేవరకద్రకు కొత్త పారిశ్రామిక దశ

జిఎంఆర్ చొరవ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంతో రక్షణ రంగ ప్రాజెక్టుకు అడుగులు

యువతకు ఉద్యోగాలు.. ఎంఎస్ఎంఈ లకు అవకాశాలు.. మౌలిక వసతులకు ఊతం

బ్రహ్మోస్ యూనిట్‌తో మారనున్న దేవరకద్ర పారిశ్రామిక ముఖచిత్రం

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

ఒకప్పుడు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన దేవరకద్ర ప్రాంతం.. రక్షణ రంగ పారిశ్రామిక అభివృద్ధికి వేదికగా మారే దిశగా అడుగులు వేస్తోంది. దేవరకద్ర మండల పరిధిలో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటుకు జరుగుతున్న ప్రక్రియ పూర్తయితే.. ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ అవకాశాలు, అనుబంధ పరిశ్రమలు, మౌలిక వసతులపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉంది.ఈ ప్రాజెక్టును దేవరకద్రకు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి చేసిన చొరవతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వం, కేంద్ర ప్రభుత్వంతో కొనసాగిస్తున్న సమన్వయం కీలక అంశాలుగా నిలుస్తున్నాయి. దేవరకద్రలో అందుబాటులో ఉన్న భూమి, రవాణా సౌకర్యాలు, హైదరాబాద్‌కు ఉన్న అనుసంధానాన్ని జిఎంఆర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. ముఖ్యమంత్రి స్థాయిలో ప్రాజెక్టుపై చొరవ తీసుకుని కేంద్రంతో సమన్వయం చేస్తున్నట్లు ప్రభుత్వ, మీడియా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

జిఎంఆర్ చొరవతో దేవరకద్ర వైపు ప్రాజెక్టు దృష్టి
దేవరకద్ర మండలంలోని చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి, జీనుగురాల గ్రామాల పరిధిలో సుమారు 416.18 ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం గుర్తించినట్లు సమాచారం. భూమి లభ్యతతో పాటు జాతీయ రహదారి-44కు సమీపం, హైదరాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం వంటి అంశాలు ఈ ప్రాంతానికి అనుకూలతలుగా భావిస్తున్నారు.స్థానికంగా భూమి లభ్యత, రవాణా సౌకర్యాలు, పారిశ్రామిక అవకాశాలను గుర్తించి ప్రాజెక్టును దేవరకద్రకు తీసుకురావాలన్న దిశలో జీఎంఆర్ చేసిన ప్రయత్నాలు.. రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో మరింత ముందుకు సాగుతున్నాయి.
వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలకు బాట
బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుతో దేవరకద్ర యువతకు రక్షణ తయారీ రంగంలో కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రాథమిక అంచనాల ప్రకారం 1,500 నుంచి 2,000 వరకు ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు ఏర్పడవచ్చని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ వంటి సాంకేతిక విద్యను అభ్యసించిన యువతకు తయారీ, టెక్నికల్, క్వాలిటీ కంట్రోల్ వంటి విభాగాల్లో అవకాశాలు లభించే అవకాశం ఉంది. అదే సమయంలో అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్, నిర్వహణ, సేవా రంగాల్లో కూడా ఉపాధి అవకాశాలు పెరగవచ్చు.దీంతో ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లే స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు.
ఒక యూనిట్ కాదు.. అనుబంధ పరిశ్రమలకు కేంద్రంగా మారే అవకాశం
ప్రధాన రక్షణ తయారీ యూనిట్ చుట్టూ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందడం పారిశ్రామిక ప్రాజెక్టుల సాధారణ ప్రభావాల్లో ఒకటి. బ్రహ్మోస్ తయారీకి అవసరమైన విడిభాగాలు, సాంకేతిక సేవలు, ప్యాకేజింగ్, రవాణా, నిర్వహణ వంటి రంగాల్లో ఎమ్మెస్ఎంఈ లు ఏర్పడే అవకాశం ఉంది.ఇవి దేవరకద్రతో పాటు ఉమ్మడి పాలమూరు ప్రాంతంలోని ఇతర మండలాలకు కూడా విస్తరించే అవకాశముంది. తద్వారా ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.
మౌలిక వసతులకు కొత్త ఊతం
భారీ పరిశ్రమ ఏర్పాటుకు అనుగుణంగా రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్, రవాణా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం పెరగనుంది.బ్రహ్మోస్ యూనిట్ చుట్టూ పారిశ్రామిక కార్యకలాపాలు పెరిగితే అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా, లాజిస్టిక్స్ నెట్‌వర్క్, కమ్యూనికేషన్ సదుపాయాల విస్తరణకు అవకాశాలు ఏర్పడతాయి. ఇది కేవలం ప్రాజెక్టు ప్రాంతానికే కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉంది.
స్థానిక వ్యాపారాలకు కొత్త మార్కెట్
శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, అనుబంధ సంస్థల సిబ్బంది రాకతో స్థానిక ఆర్థిక కార్యకలాపాలు పెరగవచ్చు.హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, అద్దె గృహాలు, బ్యాంకింగ్, రిటైల్, విద్యా సంస్థలు, ఇతర సేవా రంగాలకు కొత్త మార్కెట్ ఏర్పడే అవకాశం ఉంది. దీంతో దేవరకద్ర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు విస్తరించే అవకాశముంది.
యువతకు నైపుణ్యాభివృద్ధికి అవకాశం
బ్రహ్మోస్ వంటి రక్షణ రంగ ప్రాజెక్టు రావడం వల్ల స్థానిక యువతలో సాంకేతిక నైపుణ్యాలపై ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. ఐటీఐలు, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించే అవకాశాలు కూడా పెరుగుతాయి.
దీంతో చదువు ? నైపుణ్యం ? ఉద్యోగం ? స్థానిక ఉపాధి అనే కొత్త పారిశ్రామిక చక్రానికి దేవరకద్ర కేంద్రంగా మారే అవకాశం ఉంటుంది.రాష్ట్ర నాయకత్వం.. స్థానిక చొరవ కలిసిన ప్రాజెక్టు బ్రహ్మోస్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రంతో సమన్వయం చేస్తుండగా.. స్థానికంగా దేవరకద్రకు ప్రాజెక్టును తీసుకురావడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవ ప్రాధాన్యం సంతరించుకుంది.రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం.. స్థానిక స్థాయిలో ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవ.. రెండూ కలిసి ముందుకు సాగితే దేవరకద్రకు రక్షణ రంగ పరిశ్రమను తీసుకురావాలన్న లక్ష్యం మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంది.బ్రహ్మోస్ యూనిట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చి కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాతే దాని వాస్తవ ఉద్యోగ, పారిశ్రామిక, ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయగలిగినా.. ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగడం మాత్రం దేవరకద్ర భవిష్యత్ పారిశ్రామిక అభివృద్ధిపై కొత్త చర్చకు తెరతీసింది.

రైతులకు భూమి హక్కు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం..ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్,అన్వేషనేత్రం:

అసంబ్లీలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో భూమిలేని పేదవాడికి భూమి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు భూమిపై హక్కు కల్పించింది --- కాంగ్రెస్ పార్టీ! కాంగ్రెస్ ప్రభుత్వం! భూ సంస్కరణలకు బలమైన పునాది వేసింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పంచే పార్టీ కాంగ్రెస్ భూమి లాక్కునే పార్టీ కాదు అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఉచిత హామీలతో ఉచ్చు

ప్రధాన ఎన్నికల హామీలకు సంబంధించిన ఐదేళ్ల ఆర్థిక వ్యయం, నిధుల సమీకరణ మార్గాలను వెల్లడించడం, స్వతంత్ర ఆర్థిక పరిశీలనకు అవకాశం కల్పించడం, మేని ఫెస్టో హామీలపై పారదర్శకతను పెంచడం అవసరం. రాష్ట్రాలు మధ్యకాలిక వ్యయ ప్రణాళికలను రూపొందించాలి. తద్వారా పునరావృత సంక్షేమ వ్యయాలు మూలధన పెట్టుబడులకు అడ్డంకిగా మారకుండా చూడవచ్చు. ఎంపిక సంక్షేమమా? అభివృద్ధా? అన్నది కాదు. లక్ష్యం అభి వృద్ధి ద్వారా సంక్షేమాన్ని అందించడమే కావాలి. పేదలకు సామాజిక భద్రత, మహిళలకు ఆర్థిక స్వావలంబన, యువతకు ఉద్యోగాలు అవసరం. అభివృద్ధి, ఉపాధి, పాలన, సిద్ధాంతాలపై మాత్రమే ఎన్నికలు జరగడం లేదు. ఓటర్లకు తక్షణంగా ఎక్కువ ప్రయోజనాలు ఎవరు అందిస్తారనే పోటీ కూడా పెరుగుతోంది. బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం, ఉచిత విద్యుత్, సబ్సిడీ ఆహారం, ఉచిత రవాణా, రుణ మాఫీలు, వంటగ్యాస్ సిలిండర్లు.. ఇలా ప్రభుత్వ ప్రయోజనాల జాబితా విస్తరిస్తోంది. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకున్న షరతుల్లేని నగదు బదిలీ పథకాలు (యుసిటి) ఈ ధోరణికి ప్రతీకగా మారాయి. అసోం 'ఒరునోదోయ్', పశ్చిమ బెంగాల్ 'లక్ష్మీర్ భండార్', కర్ణాటక 'గృహలక్ష్మి', మధ్యప్రదేశ్ 'లాడ్లీ బెహనా', తమిళనాడు 'మగలిర్ ఉరిమై తొగై', మహారాష్ట్ర 'లాడ్కీ బహిన్', ఒడిశా 'సుభద్ర' వంటి పథకాలు సంక్షేమాన్ని ఎన్నికల పోటీలో కీలక అంశంగా మార్చాయి. పిఆర్ఎస్ అంచనా ప్రకారం.. 202526లో 12 రాష్ట్రాలు ఇటువంటి నగదు బదిలీల కోసం సుమారు రూ.1.68 లక్షల కోట్లను బడ్జెట్‌లో కేటాయించాయి. బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలవడంలో తప్పేమీ లేదు. గౌరవప్రదమైన జీవనోపాధిని పొందలేని వారికి సామాజిక భద్రత కల్పించడం సంక్షేమ రాజ్య బాధ్యత. అయితే దీర్ఘకాలిక ఆర్థిక పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా.. ఎన్నికల కోసం సంక్షేమ పథకాలు అంతకంతకూ విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయంగా వీటి ఆకర్షణ స్పష్టంగా కనిపిస్తుంది. రహదారి, రైల్వే, పారిశ్రామిక పార్కు లేదా విశ్వవిద్యాలయం వంటి అభివృద్ధి ప్రాజెక్టులు ఫలితాలు ఇవ్వడానికి ఏళ్లు పడుతుంది. కానీ నగదు బదిలీ ప్రతి నెలా నేరుగా కుటుంబ ఖాతాలోకి చేరుతుంది. అందుకే మహిళలు ఈ కొత్త రాజకీయ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతున్నారు. ాశ్రీంశీ =ఘుస - శ్రీపాద వాణి.. విలువలకు కాణాచి ాఅఃజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండిర్రాశీశ్రీఓఅఎం ఆంధ్రప్రదేశ్ వార్తలు అంతర్జాతీయ వార్తలు అసోంలోని 'ఒరునోదోయ్' ఇందుకు ఒక ఉదాహరణ. 2026 నాటికి దాదాపు 40 లక్షల మంది మహిళలు ఈ పథకం పరిధిలోకి వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సుమారు 40 లక్షల మంది మహిళలకు రూ. 9,000 చొప్పున బదిలీ చేయగా.. దాదాపు రూ. 3,600 కోట్ల వ్యయం అయింది. ఆ తర్వాత నెలవారీ సాయాన్ని దశలవారీగా రూ. 3,000కు పెంచుతామని, లబ్ధిదారుల సంఖ్యను కూడా విస్తరిస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో బిజెపి 126 స్థానాలున్న అసెంబ్లీలో 82 సీట్లు గెలుచుకుంది. అయితే ఆ విజయానికి ఒక్క 'ఒరునోదోయ్'నే కారణమని చెప్పడం సరికాదు. అయినప్పటికీ ప్రత్యక్ష నగదు బదిలీలకు ఉన్న ఎన్నికల ప్రాధాన్యాన్ని ఈ పరిణామం స్పష్టం చేస్తుంది. 'లక్ష్మీర్ భండార్' తృణమూల్ కాంగ్రెస్ సంక్షేమ రాజకీయాల్లో కీలకంగా మారింది. దీనిని వ్యతిరేకించడానికి బదులుగా బిజెపి మహిళలకు మరింత ఎక్కువ మొత్తాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది. దీంతో పోటీ సంక్షేమం అవసరమా? అన్న దానికంటే.. ఎవరు ఎక్కువ ఇస్తారు? అనే స్థాయికి చేరింది. తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లోనూ ఇలాంటి పోటీ కనిపిస్తోంది. అయితే ఈ పరిణామాన్ని ఒక్క రాజకీయ పార్టీకి ఆపాదించడం కూడా సరికాదు. బిజెపితోపాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డిఎంకె, అన్నాడిఎంకె, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ఇటువంటి పోటీలో భాగమయ్యాయి. సమస్య ఏ ఒక్క పార్టీది కాదు.. వ్యవస్థాగతమైనది. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ కెరీర్ గైడెన్స్ ఇ-పేపర్ యాక్సెస్ అసలు ఆందోళన ఆర్థిక భారం. 21 రాష్ట్రాల్లో సబ్సిడీలు, నగదు బదిలీలు 201819లో రూ. 3.86 లక్షల కోట్ల నుంచి 202324లో రూ. 7.59 లక్షల కోట్లకు దాదాపు రెట్టింపయ్యాయి. 202526లో ఈ మొత్తం రూ. 9.73 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. పిఆర్ఎస్ ప్రకారం.. ప్రధాన యుసిటి పథకాలు అమలు చేస్తున్న 12 రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు 202526లో రెవెన్యూ లోటును అంచనా వేశాయి. కర్ణాటకలో యుసిటి వ్యయం లేకపోతే రాష్ట్ర రెవెన్యూ మిగులు 0.3 శాతంగా ఉండేదని, ఈ వ్యయాన్ని కలిపితే 0.6 శాతం లోటు ఏర్పడుతుందని అంచనా. పెరుగుతున్న సబ్సిడీలు, బదిలీలతో వచ్చే ఆర్థిక ప్రమాదాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా పలుమార్లు హెచ్చరించింది. ఉత్పాదక వ్యయానికి, ముఖ్యంగా మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం వంటి అభివృద్ధి రంగాలకు కేటాయించే నిధులకు ఇలాంటి పథకాలు పరిమితులు సృష్టించకూడదని సూచించింది. వేగంగా పెరుగుతున్న నగదు బదిలీలు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, మానవ వనరులపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే అవకాశం ఉందని ఆర్థిక సర్వే కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇది దేశంలోని నిరుద్యోగ సమస్యతో నేరుగా ముడిపడిన అంశం. నగదు బదిలీలు తక్షణ ఉపశమనం కలిగించవచ్చు. కుటుంబ వినియోగాన్ని పెంచవచ్చు.

మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం

పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ:
ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన
మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి
నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల
వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి
కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె
ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో
అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన
గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.

వి.కె.సి బాయ్స్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ ట్యాంక్ వద్ద వి.కె.సి బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మమతపురి రాజు గౌడ్ పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు హసీబ్, శ్రీనివాస్, వెంకన్న, గణేష్, సదాన్, శివ, మున్నా, బబ్లూ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.

నిరుద్యోగ యువతీ,యువకులకు సువర్ణవకాశం

సూర్యాపేట కోదాడలో ఈ నెల 19 న "మేఘా జాబ్ మేళా"

అన్వేషనేత్రం, కోదాడ సెప్టెంబర్ 16 :

సెప్టెంబర్ 19 న రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ పర్యవేక్షణలో "మేఘా జాబ్ మేళా"నిర్వహించనున్నారు. అందుకు అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకుంటారని ఆశిస్తున్నాం.

నేడు ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేద్దాం

తుంగతుర్తి, అన్వేషనేత్రం :



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గురువారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.ఉదయం 11.00 గంటలకు అడ్డ గూడూరు మండలంలోని ధర్మారం గ్రామంలో తెలంగాణ విమోచన అమరవీరుల స్మృతి స్థూపం నిర్మాణ పునాదిరాయి వేయు కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 02.00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తిరుమలగిరి యందు నూతన్ కల్(13) మద్దిరాల(17) తుంగతుర్తి(20) జాజిరెడ్డిగూడెం(26) నాగారం(18) తిరుమలగిరి(24) అడ్డగూడూర్ (17)మోత్కూర్(07) శాలిగౌరారం(18) మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఇట్టి పర్యటన కార్యక్రమాలకు ,సంబంధిత అధికారులు , గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ఏఎంసి, పిఏసిఎస్ చైర్మన్ లు ,డైరెక్టర్లు, సేవాదళ్,గ్రామశాఖ అధ్యక్షులు,శాఖ గ్రంథాలయం చైర్మన్లు,అనుబంధ సంఘాల నాయకులు,ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం

హుజూర్నగర్ ,అన్వేషనేత్రం సెప్టెంబర్ 16 :

హుజూర్నగర్ నియోజకవర్గంలో హరిజనవాడలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి రావూరి విజయభాస్కర్ మాదిగ డిమాండ్ చేయడం జరిగింది సూర్యాపేట జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ పాల్గొని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాదును కఠినంగా శిక్షించాల జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాసు మోహన్ మాదిగా ఆదేశం సారంగా కార్యదర్శిమీదేవెంకటయ్య మాదిగ పాల్గొని పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నూకపను కృష్ణమూర్తి తమలపాకుల సుశీల కందుకూరి రమణ మేళ్లచెరువు భాస్కర్ చింతిర్యాల వినోద్ పాముల పాండు పండు మందప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేయాలి

ప్రజలకు మరింత చేరువయ్యేలా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి

సమగ్ర జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అధికారులు మరింత బాధ్యతతో పని చేయాలి

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలి

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా. కడియం కావ్య

అన్వేషనేత్రం,వరంగల్ సెప్టెంబర్ 16 :

జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని లివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య అధికారులను అదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్ పర్సన్ డా.కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, దిశా కమిటీ సభ్యురాలు కేసిరెడ్డి మాధవి, దిశా కమిటీ సభ్యులు బక్క శ్రీను, కొర్ర వెంకటేష్ నాయక్, జనగామ మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్)

మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీసుకుంటున్న ప్రత్యేక చొరవ అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్ పర్సన్ డా.కడియం డా.కడియం కావ్య పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి, అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన మూడు నెలల్లో పనులు ప్రారంభం కాకపోతే వెంటనే వాటిని రద్దు చేయాలని, వినియోగించిన నిధులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నవీకరించాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన పారక్వాట్ గడ్డి మందు వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, పారక్వాట్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

విద్య, వైద్య రంగాలపై సూచనలు

పిల్లల్లో మానసిక వైకల్యాన్ని పాఠశాల స్థాయిలోనే గుర్తించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మానసిక సమస్యలను తగ్గించేందుకు సరైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని చెప్పారు.విద్యార్థుల్లో రక్తహీనతను అంగన్‌వాడీ, ప్రీ-ప్రైమరీ దశ నుంచే గుర్తించాలని, పోషకాహారం, అవసరమైన మందులు అందించడంతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ రహదారి--163లో మిస్సింగ్ సర్వీస్ రోడ్ల నిర్మాణ పురోగతిపై నేషనల్ హైవేస్ అధికారుల ద్వారా వివరణ అడిగి తెలుసుకున్నారు. రాఘవాపురం వద్ద వర్షపు నీరు జాతీయ రహదారిపై నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చాగల్, ఘనపూర్, పెద్దపెండ్యాల ప్రాంతాల్లో నిర్మించిన సైడ్ డివైడర్లు ఉపయోగకరంగా లేవని పేర్కొని, వాటిని సరిచేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

జిల్లాలో మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు మరిన్ని వినూత్న ఆలోచనలను ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. కొత్త కార్యక్రమాలను కేవలం ప్రారంభించడమే కాకుండా, వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా సమర్థవంతమైన అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని వెల్లడించారు.ఈ దిశా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, కిరణ్ ప్రకాష్, మునిసిపల్ కమిషనర్లు రాజశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారాప్రసాదును వెంటనే అరెస్టు చేయాలి

అన్వేషనేత్రం, సెప్టెంబర్ 16 :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అనుచిత వ్యాఖ్యలు చేసి కల్పిత నాయకుడు అన్న హమారాప్రసాదును వెంటనే అరెస్టు చేయాలని.... ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది.బిజెపి ఆర్ఎస్ఎస్ కు తొత్తులుగా మారిన అమర ప్రసాద్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అనడం యావత్తు దళిత జాతిని అవమానపరిచినట్లుగా భావిస్తున్నాం ఎందుకంటేరెండు సంవత్సరాల 11 నెలలు 18 రోజులు క్షమించి ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కల్పిత నాయకులు అని సంబోధిస్తూ పుస్తకాన్ని తీసినటువంటి అమర ప్రసాద్ ఖబర్దార్ బిడ్డ నువ్వు ఎక్కడ దొరికిన దళిత నాయకులు ఊకోరు దేనికి 18 తారీకు నాడు విడుదల చేస్తున్న పుస్తకావిష్కరణను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం కూడా స్పందించి అతన్ని వెంటనేఅరెస్టు చేసి దేశంలో రాష్ట్రంలో ప్రజలు అల్లకల్లోలం గాకుండా సుభిక్షంగా ఉండాలంటే

హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని అలాగే పుస్తక ఆవిష్కరణ కూడా నిలిపివేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెల్ల రమేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎందుకంటే అతని అరెస్టు చేయకపోతే రాష్ట్రంలో దళితులందరూ ఏకతాటి మీదకు వచ్చి రోడ్లమీదకి వస్తే అలజడలు అరాచకాలు కొట్లాటకు దారి తీస్తాయి కనుక రాష్ట్రమంతా అగ్నిగుండంగా మారే అవకాశాలుంటాయి.అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి అతన్ని అరెస్టు చేయాలన్నారు. అదే సందర్భంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు కూరెళ్ళ మచ్చ గిరి ఆధ్వర్యంలోకూరెళ్ల గ్రామంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అంబేద్కర్ కు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కూరెళ్ల గ్రామ ఉపసర్పంచ హనుమంతుల రమేష ఐదవ వార్డ్ మెంబర్ భాష బోయిన లింగయ్య సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం కాంగ్రెస్ పార్టీ పిఏసిఎస్ డైరెక్టర్ భాష బోయిన సత్యనారాయణ కూరెల్లగ్రామం మాజీ సర్పంచ్ ఉప్పల నరసయ్య భాష బోయిన ఎల్లయ్య సిపిఎం గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య నార్కట పెల్లిసహదేవ్ మారుపాక మల్లేష్ తుమ్మలగూడెం సాయి నార్కట్పల్లి నవీన్ ఉప్పల నవీన్ భాష బోయిన నరసయ్య చంద్రయ్య మద్రి పెల్లి రాములు కూరెల్లపాపయ్య కూరెల్ల మచ్చ గిరి భాష బోయిన సాయిలు తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్ ను 24 గంటల్లో అరెస్టు చేయాలి.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిరసనలు

అన్వేషనేత్రం,సిద్దిపేట సెప్టెంబర్ 16 :

ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కమిటీ,జిల్లా ఇంచార్జీ లింగాల కృష్ణ , జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో సిద్దిపేట బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతూ,

ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కల్పిత నాయకుడు అని అనుచిత వ్యాఖ్యలతో బుక్కు వ్రాసిన హమారా ప్రసాద్ దళిత ద్రోహి అంబేద్కర్ ని అవమానపరచాడం అంటే కేవలం అది అంబేద్కర్ కి సంబంధించినది కాదు ఈ దేశ 140 కోట్ల మంది ప్రజల మనోభావాలను కించపరచినటువంటి హమారా ప్రసాదు రాసిన బుక్కును విడుదల చేయకుండా నిలిపివేసి ముద్రించి బడినటువంటి బుక్కులన్నీ స్వాధీనం చేసుకొని హమారా ప్రసాదును అరెస్టు చేయాలని నిరసనగా తెలుపుతు రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటుగా రాష్ట్ర డిజిపి కి డిమాండ్ చేస్తా ఉన్నాం 24 గంటల్లోగా అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జాతీయ ఉపాధ్యాయులు బొంబాయి వెంకట్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధిని రాజమలయ్య , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యకులు బాలు, కృష్ణ ,జిల్లా జనరల్ సెక్రెటరీ బోడ ప్రశాంత్ మాదిగ, జాంగిర్ మాదిగ, గజపక ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

దళితుల మీద ప్రేమ ఉంటే దళిత బంధు రెండో విడుత నిధులను వెంటనే విడుదల చేయాలి

దళిత బంధు రెండో విడుత బాధితుడు నరేందర్ మహారాజ్

అన్వేషనేత్రం, హైదరాబాద్ :

గత ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం దళితుల అభివృద్ధి కోసం వారు బాగుపడాలని ఏదైతే దళిత బంధు పథకం కింద పది లక్షల రూపాయలు పథకాన్ని తీసుకొచ్చారు. దానిలో భాగంగా రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 450 మంది అలాగే అడ్డగూడూరు మరియు మోత్కూరు రెండు మండలాలకు రెండో విడత కింద దాదాపు 254 మందికి దళిత బంధు రెండో విడత పథకం అమలు అయింది. దీనిలో భాగంగా 2023 సెప్టెంబర్ నెలలో ఈ 254 మందికి దళిత బంధు పథకం కింద ప్రతి ఒక్క లబ్ధిదారుని ఖాతాలలో 3 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది.జమ చేసిన తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో అట్టి ఖాతాలను ఫ్రీజింగ్ లో పెట్టడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వాలు మారిన ఫలితం లేకుండా పోయింది ఎంతమంది అధికారులు కలిసిన ఎన్నిసార్లు కలెక్టరేట్ ఆఫీస్ కి వెళ్ళిన ఎన్నిసార్లు ఈడి ని కలిసిన కలెక్టర్లను కలిసిన దళితుల కళ్ళల్లో నీళ్లు తప్ప ఆనందం లేకుండా పోయింది ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులను కలిసిన కూడా లాభం లేకుండా పోయింది.

తాత వారసురాలిగా రాజకీయాల్లోకి డాక్టర్ వనమా అలేఖ్య

కేసీఆర్--కేటీఆర్ ఆశీస్సులతో బి ఆర్ ఎస్ లో రాజకీయ అరంగేట్రానికి సన్నాహాలు

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16:

వనమా కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ డాక్టర్ వనమా అలేఖ్య రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. తన తాత వనమా వెంకటేశ్వరరావు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రజా సేవలో తనదైన ముద్ర వేయాలని ఆమె భావిస్తున్నట్లు సమాచారం.బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులతో డాక్టర్ వనమా అలేఖ్య రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.వైద్య రంగంలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించిన అలేఖ్య, ప్రజా సమస్యలపై అవగాహనతో పాటు యువత, మహిళలు, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.వనమా కుటుంబానికి కొత్తగూడెం రాజకీయాల్లో ఉన్న అనుబంధం నేపథ్యంలో అలేఖ్య రాజకీయ ప్రవేశంపై ఆసక్తి నెలకొంది. అయితే ఆమెకు పార్టీ పరంగా అప్పగించే బాధ్యతలు, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

వివాహం చేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం

వివాహానికి నిరాకరించి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16:

పాల్వంచ టౌన్‌కు చెందిన 25 సంవత్సరాల బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కుర్సం శ్రీరాములు నాని అను వ్యక్తీ పై పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ రుద్రంపూర్‌లో చదువుతున్న సమయంలో నిందితుడు ఆమెకు పరిచయమై, ప్రేమిస్తున్నానని, వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెతో శారీరక సంబంధం ఏర్పరచుకున్నట్లు తెలిపింది. అనంతరం ఆమెను తన స్వగ్రామమైన బొజ్జలగూడంలోని ఇంటికి తీసుకెళ్లి సుమారు రెండు సంవత్సరాల పాటు తనతో కలిసి ఉంచుకున్నాడని, ఫిర్యాదులో పేర్కొంది.ఇటీవల వివాహం గురించి ప్రశ్నించగా, వివాహం చేసుకోనని చెప్పడంతో పాటు, బాధితురాలు మరియు ఆమె తల్లిదండ్రులను అసభ్యకరమైన పదజాలంతో దూషించి, ఇకపై వివాహం విషయం గురించి తనను సంప్రదించినా లేదా తన ఇంటికి వచ్చినా చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలియజేశారు.

రామచంద్రపురంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

పోషకాహార ప్రదర్శన, గర్భిణికి సీమంతం

ములకలపల్లి, సెప్టెంబర్ 16:

స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమం

ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, చిరుధాన్యాలు, పౌష్టికాహార పదార్థాల ప్రాముఖ్యతను మహిళలకు వివరించారు. అనంతరం ఒక గర్భిణికి శాస్త్రోక్తంగా సీమంతం వేడుక నిర్వహించి, పౌష్టికాహార కిట్‌ను అందజేశారు. ?గర్భిణులు సకాలంలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్, ఉపాధ్యాయురాలు రాంబాయి, అంగన్‌వాడీ సూపర్వైజర్ లలిత,అంగన్‌వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, కన్యాకుమారి, జయ, నాగమణి, రాములమ్మ, ఆశా కార్యకర్తలు మహిళలు, తల్లులు పాల్గొన్నారు.

వానలో విధులు.. సిబ్బంది సంక్షేమానికి రక్షణ కవచం

పోలీస్ సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, సెప్టెంబరు 16 (అన్వేషనేత్రం ప్రతినిధి):

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. వర్షాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, గస్తీ తదితర విధుల్లో సిబ్బంది నిరంతరం పనిచేయాల్సి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణంలోనూ సమర్థంగా విధులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడం శాఖ బాధ్యత అన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెయిన్‌కోట్లు అందజేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతికూల పరిస్థితుల్లోనూ క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి పోలీసు ఉద్యోగికి జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం, వ్యక్తిగత సంక్షేమంపై సిబ్బంది శ్రద్ధ వహించాలని సూచించారు. విధుల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో హామీల అమలు.. నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, మందుల పంపిణీ.. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 16 (అన్వేషనేత్రం ప్రతినిధి):

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం అభినందనీయమని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రుద్రసేన కార్యాలయంలో నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు 36వ డివిజన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. మహిళల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు రుద్రసేన, జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని కీ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతి రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగానే నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, మందులు పంపిణీ చేస్తున్నామని కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో డివిజన్ మహిళలకు ఉచిత మాట్లాడే ఆంగ్ల భాష శిక్షణ అందిస్తామని, ప్రజల సహకారంతో పార్కు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ క్లబ్ చైర్మన్ గార్లపాటి కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు కేశాని వేణుగోపాల్ రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్, పైల మధుసూదన్ రెడ్డి, గడ్డం జాన్ రెడ్డి, తీగల రత్నయ్య, ఎలిజాల శంకర్, ప్రజాప్రతినిధులు, రుద్రసేన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఆదివాసీల భూములను లాక్కుంటే సహించేది లేదు

?తహసీల్దార్ హామీతో విరమించిన 8 రోజుల రిలే నిరాహార దీక్ష

?అక్రమ కేసులు ఎత్తివేయాలి.. గిరిజనేతరులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

?తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సనప కోటేశ్వరరావు డిమాండ్

ములకలపల్లి, సెప్టెంబర్ 16:

ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం అమలులో ఉందని, ఆదివాసీల పట్టా భూములను గిరిజనేతరులు కబ్జా చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జిల్లా అధ్యక్షుడు సనప కోటేశ్వరరావు హెచ్చరించారు. ములకలపల్లి మండల కేంద్రంలో ఆదివాసీ భూ సమస్యపై గత 8 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు మండల తహసీల్దార్ హామీ ఇవ్వడంతో మంగళవారం విరమింపజేశారు. ?ఈ సందర్భంగా సనప కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. ములకలపల్లి మండలం

జగన్నాథపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 626/279 లో మడకం బాయమ్మ (ఎస్టీ–కోయ) కుటుంబానికి చెందిన 2 ఎకరాల 32 కుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. ఈ భూమిపై గత 50 ఏళ్లుగా వారు సాగు చేసుకుంటున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనూ, అనంతరం తెలంగాణ ప్రభుత్వ హయాంలోనూ వారికి డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని రికార్డులను చూపించారు. గ్రామానికి చెందిన కొందరు గిరిజనేతరులు (షేక్ మౌలాలి, ఎస్కే అహ్మద్, ఎస్కే గౌస్, ఎస్కే పాషా తదితరులు) దౌర్జన్యంగా ఆ భూమిలోకి చొరబడి సాగును అడ్డుకోవడమే కాకుండా, గతంలో సాగు చేసిన జామాయిల్ తోటలను పీకేసి లక్షలాది రూపాయల నష్టం కలిగించారని ఆరోపించారు. ఇటీవల రైతులు తమ సొంత భూమిని దున్నుతుండగా వారిపై దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదు చేయగా, స్థానిక ఎస్సై కనీస విచారణ జరపకుండానే బాయమ్మ కుమారుడు ఎం.నర్సింహారావు, రాంబాబు, వసంత్‌లపై అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోకపోవడం పక్షపాత వైఖరిని స్పష్టం చేస్తోందని మండిపడ్డారు.

?ఈ సమస్యపై కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసి, 8 రోజులుగా దీక్ష చేపట్టడంతో తహసీల్దార్ స్వయంగా స్పందించి.. రికార్డుల ప్రకారం ఆ భూమి పూర్తిగా ఆదివాసీలకే చెందుతుందని, వారి హక్కులకు భంగం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, బెదిరింపులకు పాల్పడుతున్న గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించని పక్షంలో తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు, మండల అధ్యక్షులు మిడియం నారాయణ, ఉపాధ్యక్షుడు మడకం రవి, గౌరవ అధ్యక్షులు సున్నం చిన్నరాజు, మహిళా నాయకురాలు సున్నం సరోజిని, సోయం వెంకటమ్మ, సున్నం వీరభద్రమ్మ, కణితి రాములమ్మ, మడకం సుహాసిని, బాధిత కుటుంబ సభ్యురాలు మడకం బాయమ్మ, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మూకమామిడి ప్రాజెక్టులో వినాయక నిమజ్జనాలు ప్రారంభం పాల్గొన్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి,దగ్గరుండి పనులను చేయించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

ములకలపల్లి, సెప్టెంబర్ 16: ములకలపల్లి మండలం లో మూకమామిడి ప్రాజెక్టులో వినాయక నిమజ్జనాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి స్వయంగా సిబ్బందితో కలిసి వాహనాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రాజెక్టులోకి వెళ్లడానికి దారిలో ఉన్న ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలను శ్రమదానం చేసి తొలగించారు.అన్ని విధాలుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ప్రాజెక్టును నిమజ్జనానికి సిద్ధం చేయించారు.దారిని చదును చేయించి,శుభ్రం చేయించడంతో నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది.తొలి రోజు నిమజ్జన కార్యక్రమంలో సర్పంచ్ మహిళా భక్తులతో మరియు స్థానిక యువకులతో కలిసి పాల్గొన్నారు.వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి,భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.భక్తులు ప్రశాంతంగా సురక్షితంగా నిమజ్జనం చేసుకునేందుకు పంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము అని.ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పంచాయతీ యువకులు రింగు బాలకృష్ణ,పైదా రవి,ఈర్ల రమేష్,సోడే రాంబాబు,సిగ వీరస్వామి,వేముల వెంకటేష్.వేముల రాజా తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌లో శ్రీ విద్య దొరకు స్వర్ణ పతకం

పాల్వంచ అన్వేషనేత్రం, సెప్టెంబర్ 16:

ఇండియన్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో పాండిచ్చేరిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న సౌత్‌జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చర్లకు చెందిన క్రీడాకారిణి శ్రీ విద్య దొర సత్తా చాటారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన శ్రీ విద్య దొర అండర్--16 విభాగంలోని 80 మీటర్ల హర్డిల్స్ పోటీలో 12.21 సెకన్లలో గమ్యాన్ని చేరుకుని స్వర్ణ పతకం సాధించారు. ఈ విజయంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగానికి ఆమె గర్వకారణంగా నిలిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. మహీధర్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ విద్య దొరకు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కే. సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. వెంకటేశ్వర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్స్ కోచ్ సునంద కోరి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి, కోచ్ జె. గిరి ప్రసాద్, అథ్లెటిక్స్ కోచ్‌లు పి. నాగేందర్, డి. మల్లికార్జున్ రావు తదితరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ఓజోన్‌ను కాపాడుదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఘనంగా నిర్వహణ!! ప్రభుత్వ డిగ్రీ కళాశాల

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16:-

పాల్వంచలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ, భూమిపై జీవరాశుల మనుగడకు ఓజోన్ పొర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. సూర్యుని నుంచి వెలువడే హానికరమైన అతినీల లోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర భూమిని రక్షిస్తుందని, దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ జె మాధవి మాట్లాడుతూ, ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, దాని వల్ల కలిగే పర్యావరణ ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు పెయింటింగ్ పోటీ, అలాగే కృత్రిమ మేధస్సు సాధనాలను ఉపయోగించి డిజిటల్ పోస్టర్ తయారీ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాటర్ బాటిళ్లు మరియు టీ కప్పులను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ పర్వీన్, డాక్టర్ ఎన్. శ్రీదేవి, డాక్టర్ కొండలరావు విజయ ప్రసాద్, డాక్టర్ ఎస్. స్వరూప రాణి, వకుల, పొట్ల పువ్వు శ్రీనివాసరావు పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఓజోన్ పొర పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

ఆదివాసీల భూములను లాక్కుంటే సహించేది లేదు

?తహసీల్దార్ హామీతో విరమించిన 8 రోజుల రిలే నిరాహార దీక్ష

?అక్రమ కేసులు ఎత్తివేయాలి..

గిరిజనేతరులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

?తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సనప కోటేశ్వరరావు డిమాండ్

ములకలపల్లి, సెప్టెంబర్ 16:

ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం అమలులో ఉందని, ఆదివాసీల పట్టా భూములను గిరిజనేతరులు కబ్జా చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జిల్లా అధ్యక్షుడు సనప కోటేశ్వరరావు హెచ్చరించారు. ములకలపల్లి మండల కేంద్రంలో ఆదివాసీ భూ సమస్యపై గత 8 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు మండల తహసీల్దార్ హామీ ఇవ్వడంతో మంగళవారం విరమింపజేశారు. ?ఈ సందర్భంగా సనప కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. ములకలపల్లి మండలం జగన్నాథపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 626/279 లో మడకం బాయమ్మ (ఎస్టీ-కోయ) కుటుంబానికి చెందిన 2 ఎకరాల 32 కుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. ఈ భూమిపై గత 50 ఏళ్లుగా వారు సాగు చేసుకుంటున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనూ, అనంతరం తెలంగాణ ప్రభుత్వ హయాంలోనూ వారికి డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని రికార్డులను చూపించారు. గ్రామానికి చెందిన కొందరు గిరిజనేతరులు (షేక్ మౌలాలి, ఎస్కే అహ్మద్, ఎస్కే గౌస్, ఎస్కే పాషా తదితరులు) దౌర్జన్యంగా ఆ భూమిలోకి చొరబడి సాగును అడ్డుకోవడమే కాకుండా, గతంలో సాగు చేసిన జామాయిల్ తోటలను పీకేసి లక్షలాది రూపాయల నష్టం కలిగించారని ఆరోపించారు. ఇటీవల రైతులు తమ సొంత భూమిని దున్నుతుండగా వారిపై దురుద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదు చేయగా, స్థానిక ఎస్సై కనీస విచారణ జరపకుండానే బాయమ్మ కుమారుడు ఎం.నర్సింహారావు, రాంబాబు, వసంత్‌లపై అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోకపోవడం పక్షపాత వైఖరిని స్పష్టం చేస్తోందని మండిపడ్డారు.

?ఈ సమస్యపై కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసి, 8 రోజులుగా దీక్ష చేపట్టడంతో తహసీల్దార్ స్వయంగా స్పందించి.. రికార్డుల ప్రకారం ఆ భూమి పూర్తిగా ఆదివాసీలకే చెందుతుందని, వారి హక్కులకు భంగం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, బెదిరింపులకు పాల్పడుతున్న గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించని పక్షంలో తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు, మండల అధ్యక్షులు మిడియం నారాయణ, ఉపాధ్యక్షుడు మడకం రవి, గౌరవ అధ్యక్షులు సున్నం చిన్నరాజు, మహిళా నాయకురాలు సున్నం సరోజిని, సోయం వెంకటమ్మ, ముదిగొండ వీరభద్రమ్మ, కణితి రాములమ్మ, మడకం సుహాసిని, బాధిత కుటుంబ సభ్యురాలు మడకం బాయమ్మ, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాపురంలో అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలు

ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్న ఎస్సీ కాలనీ!

అన్నపురెడ్డిపల్లి మండలం :

మండలంలోని రాజాపురం ఎస్సీ కాలనీలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా పండుగ వాతావరణంలో సాగుతున్నాయి. కాలనీ వాసులంతా ఏకమై ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం నిత్య పూజలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పండుగ వాతావరణం ఉట్టిపడుతున్న ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గణనాథుడికి వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటుండటంతో సాయంత్రం వేళల్లో మండపం భక్తులతో కిటకిటలాడుతోంది. ?కాలనీ యువకులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని విద్యుత్ కాంతులతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ క్రమం తప్పకుండా ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ సమృద్ధి కోసం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లేలా భక్తులు వినాయకుడికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాల్లో పాలుపంచుకోవడం విశేషం. నిర్వాహకులు, కాలనీ యువకుల అద్భుతమైన సమన్వయంతో ఉత్సవాలు ప్రశాంతంగా సాగుతుండటం గ్రామ ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలపరుస్తోంది. ఒకటే ఊరు.. ఒకే వేడుక అన్న రీతిలో సాగుతున్న ఈ గణేష్ ఉత్సవాలు రాజాపురం గ్రామంలో పండుగ శోభను ఇనుమడింపజేస్తున్నాయి.

పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహణ వేలం పాటలు- కొత్వాల.

పాల్వంచ అన్వేషనేత్రశీ సెప్టెంబర్ 16:-

పాల్వంచ శ్రీస్వామి అయ్యప్ప దేవాలయం లో సీజన్ లో నిర్వహించడానికి వేలంపాటలు నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలో నిర్వహించే పూజాసామాగ్రి దుకాణానికి రెండు లక్షలకు మరియు టీ కొట్టు నిర్వహణ ఒక లక్షకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాట కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల దేవాలయం లో ప్రతి బుధవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ట్రస్ట్ సభ్యులు బందెల శ్రీనివాస్, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, భక్తులు పాల్గొన్నారు

నేటితో క్వాలిఫై ముగింపు.. రేపటి నుంచి అసలు సమరం!

శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సహకారంతో జంట నగరాల్లో టెన్నిస్ సందడి

పాల్వంచ అన్వేషనేత్రం: సెప్టెంబర్ 16:-

పాల్వంచ--కొత్తగూడెం జంట నగరాల వేదికగా జరుగుతున్న ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో క్వాలిఫై మ్యాచ్‌లు నేటితో ముగియనున్నాయి. రేపటి నుంచి ప్రధాన పోటీలు ప్రారంభం కానుండటంతో క్రీడాభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీనియర్ క్రీడాకారులు వయసు కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ ఉత్సాహంగా పోటీపడుతున్నారు. జాతీయ స్థాయి క్రీడాకారుల ఆటతీరును ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉండటంతో జిల్లా ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మ్యాచ్‌లను తిలకించాలని నిర్వాహకులు కోరుతున్నారు. దేశవ్యాప్తంగా క్రీడాకారులను పాల్వంచ--కొత్తగూడెం వేదికకు తీసుకురావడంలో ప్రత్యేకంగా సహకరిస్తున్న శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్.సురేష్ రెడ్డి కి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాల్వంచలో మూడు, కొత్తగూడెంలో ఒక వేదికపై మ్యాచ్‌లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు పలు బృందాలుగా ఏర్పడి సమన్వయంతో కృషి చేస్తున్నారు. నేటితో క్వాలిఫై మ్యాచ్‌లకు తెరపడనుండగా. రేపటి నుంచి టెన్నిస్ అసలు సమరం ప్రారంభం కానుంది.

వీర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

పాల్వంచ అన్వేషనేత్రం:-సెప్టెంబర్ 16:-

నవలభారత్ బస్తీలో సీపీఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1945--51 మధ్య జరిగిన రైతాంగ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, సంఘం సభ్యులు అమరులయ్యారని తెలిపారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి వీరుల త్యాగాలతో తెలంగాణ చరిత్ర నిర్మితమైందన్నారు. భూస్వామ్య, నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకుని నేటి ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శి పొదిల తులసీరామ్, కే.సత్య, బి.కాంతి, బి.మాధవి, బి.సత్యమ్మ, ఇందిర, అరుణ, లక్ష్మీకుమారి, పద్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర్ గణేష్ మహల్‌లో ఘనంగా గరిక పూజ

పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 16:

వర్తక సంఘం ఆధ్వర్యంలో ఈశ్వర్ గణేష్ మహల్‌లో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర స్వామివారికి మహిళా భక్తులచే సామూహిక గరిక పూజ నిర్వహించారు. పూజ్యశ్రీ వీరభద్రం గురువు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు. వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలైన ఇద్దరు మహిళా భక్తులకు మిట్టపల్లి దుర్గా సునీత చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట

309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం

చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్ కెప్టెన్ రూట్

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

ఆదర్శ కుటుంబం' టీజర్ విడుదల

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47) సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ అధికారిక టీజర్‌ను రేపు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. గతంలో వెంకటేష్ హీరోగా నటించిన క్లాసిక్ హిట్స్ 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు అందించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లోని సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కాంబినేషన్‌లో పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వస్తుండటంతో సినిమాపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజా అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

విభిన్న పాత్రలను ఎంచుకుంటా

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434